
ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రతలు | గరిష్ఠం: 27.0 | కనిష్ఠం: 24.0
ANDHRAJYOTHY
5
జోగులాంబ గద్వాల జిల్లా వార్తలు
శుక్రవారం 30 ఆగస్టు 2024



సూత్రధారులు ఎవరు?



ఆదర్శ నగర్‌లో ఎక్స్‌కవేటర్‌తో ఇళ్లను కూలగొట్టిస్తున్న అధికారులు



నేలమట్టం చేసిన ఇల్లు

- 523 సర్వే నెంబర్‌లో పేదలకు సర్టిఫికెట్లు ఇచ్చిందెవరు?
- నిర్మాణాలు చేస్తుంటే చోద్యం చూసి.. ఇప్పుడు చర్యలేంటి?
- విస్తుగొలిపిస్తున్న రెవెన్యూ, మునిసిపల్ అధికారుల పని తీరు
- పేదలను గుర్తించి.. ఇళ్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్లు
- కొందరు స్థానిక నాయకులకు వరంగా మారిన ఈ సర్వే నెంబర్
- సూత్రధారులు, పాత్రధారులపై చర్యలు లేకుండా పక్కదారి

మహబూబ్‌నగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ ఆక్రమణలను తొలగించడానికి హైడ్రాను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. చాలామంది పేదలు కూడా ఈ రెండు జోన్ల పరిధిలో ఇళ్లను నిర్మించుకోగా.. సామాన్యుల జోలికి హైడ్రా వెళ్లదని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. అలాగే గతంలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా ఇళ్లను నిర్మించుకున్న పేదలకు పలుమార్లు రెగ్యులరైజ్ చేశారు. గత ప్రభుత్వం కూడా జీవో నెంబర్ 58, 59 కింద దరఖాస్తులు స్వీకరించింది. ప్రభుత్వ స్థలాల్లో పేదలు ఇళ్లు కట్టుకుంటే ఏళ్లుగా రెగ్యులరైజ్ పాలసీలను అమలు చేస్తున్నారు. అయితే మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో వివాదాస్పదంగా మారిన 523 సర్వే నెంబర్‌లో ఇళ్లు అక్రమంగా నిర్మించుకున్నారనే కారణంతో అధికారులు ఎక్స్‌కవేటర్‌తో చర్యలు తీసుకోవడం కొంత విస్మయం కలిగిస్తోంది. ప్రభుత్వ స్థలాల ఆక్రమణ ముమ్మాటికీ తప్పే. అయినప్పటికీ.. పట్టాలు ఇచ్చారని బాధితులు చెబుతుండగా, ఎలాంటి సర్టిఫికెట్లు జారీ చేయలేదని రెవెన్యూ అధికారులు అంటున్నారు. అయితే ఇప్పటి వరకు ఈ సర్వే నెంబర్‌లో నాలుగుసార్లు కూల్చివేతల ప్రక్రియను అధికారులు చేపట్టారు. ఒక్కసారైనా అక్కడ ఇళ్లు నిర్మించుకున్న వారి దగ్గర ఉన్న పట్టాలు ఏంటి?, అవి ఎవరి హయాంలో ఇచ్చారు?, అవి నకిలీవా? దాని వెనుక సూత్రధారులు ఎవరు?.. పాత్రధారులు ఎవరు? అని గుర్తించకుండానే ఇళ్లను కూల్చి వేస్తున్నారు. గతంలో నుంచి ఇక్కడ పని చేసిన కొంతమంది రెవెన్యూ అధికారులు, స్థానిక కౌన్సిలర్లు, నాయకుల పాత్ర ఇందులో బలంగా ఉందనే అభిప్రాయం ఉంది. కానీ వారిపై చర్యలు తీసుకోకుండా, ఆక్రమణ మూలాలను వెతక్కుండా కేవలం పేదల ఇళ్లను కూల్చివేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పూర్తిగా అధికారులు, కొంత మంది దళారులు చేసిన ఈ దందాలో పేద ప్రజలు బలవుతున్నారనేది సుస్పష్టంగా తెలుస్తోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అక్కడ నిర్మించుకున్న ఇళ్లన్నీ దాదాపు 80 గజాలలోపు మాత్రమే ఉన్నాయి. ఎక్కడో ఒక చోట ఎక్కువ విస్తీర్ణంలో స్థలాలు ఉన్నాయి. అయితే అంత లోపు స్థలాల రెగ్యులరైజ్ కోసం అవకాశం ఇవ్వాల్సి ఉండగా, ఆ దిశగా అధికారులు ఆలోచన చేయడం లేదనే విమర్శ ఉంది.



ఆదర్శ నగర్‌లో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

సర్వే నెంబర్ వివాదమేంటి?

మహబూబ్‌నగర్ పట్టణంలోని 523 సర్వే నెంబర్‌లో దాదాపు 83 ఎకరాలా 28 గుంటల భూమి ఉంది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే చాలామంది పేదలను గుర్తించి, ఇక్కడ పట్టాలు ఇచ్చారు. 2007, 2012లో ఈ పంపిణీ ప్రక్రియ సాగింది. ఆ తర్వాత కొందరు ఇళ్లను నిర్మించుకోగా.. చాలామంది స్తోమత లేక నిర్మించుకో లేదు. ఆ తర్వాత అప్పటి సీఎం కేసీఆర్ జిల్లా కేంద్రంలోని పాత పాలమూరు, పాతతోట, వీరన్నపేటలను పరిశీలించారు. అక్కడ దుర్భర పరిస్థితులను గమనించి.. అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని సూచించారు. ఆ సమయంలో 523 సర్వే నెంబర్‌లో ఇళ్ల పట్టాలు పొందిన వారి నుంచి సర్టిఫికెట్లనం సరెండర్ చేసుకుని, అందరికీ క్రిస్టియన్‌పల్లితో పాటు వివిధ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని టోకెన్లు ఇచ్చారు. అయితే ఆ తర్వాత చాలామందికి ఇళ్ల జాబితాలో చోటు దక్కలేదనే విమర్శ ఉంది. ఇళ్లు లేని పేదల ఆశలను ఆసరాగా చేసుకుని కొంతమంది దళారులు, అధికారులు పాత తేదీలతో తహసీల్దార్ సంతకాలతో కూడిన పట్టా సర్టిఫికెట్లను ఈ సర్వే నెంబర్‌లో రూ.లక్ష నుంచి రూ.మూడు లక్షల వరకు విక్రయించే దందాకు తెరలేపారు. బ్యాచులు బ్యాచులుగా ఈ తతంగం నడిచింది. అక్కడ 60 నుంచి 80 గజాల్లోపు స్థలం తక్కువ ధరకు వస్తుందని తీసుకున్నారు. పత్రికల్లో, సోషల్ మీడియాలో ఈ దందా, ఆక్రమణలపై చర్చ జరగడంతో పలుమార్లు కూల్చివేతలు చేపట్టారు.

చోద్యం చూశారా?

ప్రస్తుతం ఇళ్లు కూల్చిన ఆదర్శనగర్ కాలనీ మారుమూల ప్రాంతమేమీ కాదు. మునిసిపాలిటీలో భాగమే. ఇక్కడ ఏళ్ల నుంచి నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. వాటికి పట్టా సర్టిఫికెట్లు, విద్యుత్ కనెక్షన్లు, నల్లాలు ఉన్నాయని బాధితులు చెబుతున్నారు. అలాగే రెగ్యులరైజ్ కోసం దరఖాస్తు చేస్తున్నామని కూడా అంటున్నారు. కానీ వాటిని అధికార యంత్రాంగం కొట్టిపారేస్తోంది. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో భాగమైన కాలనీలో.. అది కూడా ఏళ్లుగా వివాదాస్పదమని గుర్తించి, పలుమార్లు కూల్చివేతలు చేపట్టిన చోట మళ్లీ నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు చోద్యం చూశారా? అనే విషయం విస్మయం కలిగిస్తోంది. నిర్మాణాలు జరుగుతుంటే చూసి.. ఇప్పుడు ఒకేసారి కూల్చివేతలకు దిగడం దుర్మార్గమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కచ్చితంగా చర్యలు తీసుకోవాల్సినప్పటికీ.. తప్పుల్లో రెవెన్యూ మునిసిపాలిటీ అధికారుల పాత్రను పక్కదారి పట్టించడానికి ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడంలో పాత్ర పోషించిన అప్పటి రెవెన్యూ సిబ్బందిని, ఇంటి అనుమతులు ఇచ్చి, నిర్మాణాలు జరుగుతుంటే చోద్యం చూసిన మునిసిపల్ సిబ్బందిని, అక్రమాలకు పాత్రధారులైన దళారులను గుర్తించి చర్యలు తీసుకోవాలి. అలాగే ఇళ్లను నిర్మించుకున్న వారిలో పేదలు, దివ్యాంగులను గుర్తించి.. వారికి రెగ్యులరైజ్ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించాలి. మిగిలిన స్థలాలను పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

దివ్యాంగులన్న జాలి కలుగలేదా?: శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్ పట్టణంలోని ఆదర్శ నగర్‌లో అర్ధరాత్రి పేదల ఇళ్లను కూల్చివేయడం దారుణమని, కనీసం దివ్యాంగులు, అంధులన్న జాలి లేకుండా కూల్చి వేశారని మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం సాయంత్రం ఆయన కూల్చిన ఇళ్లను పరిశీలించారు. ఇండ్లు కోల్పోయిన బాధితులను పరామర్శించారు. బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఇళ్లు కూలగొడితే పేదలు ఎక్కడ ఉంటారోనన్న ఆలోచన కూడా లేదన్నారు. దొంగ పట్టాలు ఉంటే పట్టాలిచ్చిన వారిపై కేసులు పెట్టాలె కానీ, పేదలకు అన్యాయం చేయొద్దన్నారు. కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలన్నారు. వసతి, భోజన సదుపాయం కల్పించాలని కోరారు. బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని, లేదంటే తాము అధికారంలోకి వచ్చాక కూల్చిన చోట ఇళ్లను నిర్మాణం చేసి ఇస్తామని స్పష్టం చేశారు.



బాధితులతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

బోరుమంటున్న దివ్యాంగులు..

ఆదర్శ నగర్ కూల్చి వేతల్లో భాగంగా గురువారం తెల్లవారు జామున దివ్యాంగుల కాలనీలోని ఇళ్లను కూడా అధికారులు కూల్చి వేశారు. అందులో పూర్తిగా అంధత్వం ఉన్నవారు, కాళ్లు లేనివారు అధికంగా ఉన్నారు. తమకు 2007లో పట్టాలు ఇచ్చారని, ప్రభుత్వం బోర్డులు కూడా పాతించిందని బోరుమంటున్నారు. అన్ని అనుమతులు తీసుకుని, పింఛన్ సొమ్ముతో చిన్న గూడును నిర్మించుకుంటే తొలగించడం సరి కాదని వాపోతున్నారు. తమకు రక్షణ కల్పించాలని, లేకపోతే ఆమరణ దీక్షకు కూర్చుంటామని అధికారులను హెచ్చరించారు.

అనుమతులు లేని వాటినే తొలగించాం

523 సర్వే నెంబర్‌లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఎప్పటి నుంచో ఫిర్యాదులు ఉన్నాయి. ఎలాంటి పట్టా సర్టిఫికెట్లు లేకుండా దళారుల నుంచి ప్లాట్లు కొనుగోలు చేసి, తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. దాదాపు 70 నిర్మాణాలకు అనుమతి లేదని విచారించిన తర్వాతే కూల్చేశాం. మిగతా నిర్మాణాలపై కూడా విచారణ చేసి.. అక్రమం అని తేలితే చర్యలు తీసుకుంటాం. కొంతమంది మాఫియాగా ఏర్పడి.. డబ్బులు తీసుకుని ప్రోత్సహిస్తున్నారని తెలిసింది. ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు ఉంటాయి.

\- ఘన్సిరాం నాయక్, తహసీల్దార్

అమ్మ శవాన్ని తెస్తూ అనంతలోకాలకు..

- పుట్టెడు దుఃఖంలోనూ కొడుకు అవయవాలు దానం చేసిన తండ్రి



చెన్నయ్య (ఫైల్)

హన్వాడ, ఆగస్టు 29 : జీవిత భాగస్వామి అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి చెందింది.. అంతిమ సంస్కారాల కోసం ఆమెను తీసుకొస్తున్న చెట్టంత కుమారుడిని రోడ్డు ప్రమాదం కబళించింది.. అయినా పుట్టెడు దుఃఖంలో ఉన్న తండ్రి నలుగురికి ఉపయోగపడాలన్న తలంపుతో తన కుమారుడి అవయవాలను దానం చేసి చిరంజీవిగా నిలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రానికి చెందిన గుంత గోపాల్ భార్య పార్వతమ్మ (45) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 26వ తేదీన మృతి చెందింది. ఆయన పెద్ద కుమారుడు చెన్నయ్య (25) అదే రోజు ఉదయం తల్లి మృతదేహాన్ని తీసుకొని ఇంటికి బయలుదేరాడు. బాలానగర్‌కు రాగానే డ్రైవర్ అంబులెన్స్‌ను రోడ్డు పక్కన నిలిపివేశాడు. దీంతో చెన్నయ్య అంబులెన్స్ దిగి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొన్నది. దీంతో కొడుకును హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన ఆయన భార్య అంత్యక్రియలు నిర్వహించారు. ఈక్రమంలో కుమారుడు కూడా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. అయితే కుమారుడి అవయవాలను దానం చేయాలని గోపాల్‌కు అక్కడి డాక్టర్ సూచించాడు. దుఃఖంలో ఉన్నా ఆయన అందుకు అంగీకరించాడు. వైద్యులు గురువారం లివర్, రెండు కిడ్నీలు, రెండు కార్నియాలు సేకరించి, మృతదేహాన్ని అప్పగించారు. సాయంత్రం హన్వాడలో అంత్యక్రియలు జరిగాయి.

సీలింగ్ భూమి స్వాహాపై విచారణ



అలంపూర్ చౌరస్తాలో రిజిస్టర్ అయిన సీలింగ్ భూమిని ఉండవల్లి తహసీల్దార్ సలీముద్దీన్‌కు చూపుతున్న సర్వేయర్ రాఘవేంద్ర

- సదరు భూమిని పరిశీలించిన ఉండవల్లి తహసీల్దార్
- కొనుగోలు చేసిన వ్యక్తిని పిలిపించి విచారణ
- పూర్తి నివేదికను కలెక్టరుకు ఇస్తామని వెల్లడి

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అలంపూర్ చౌరస్తా, ఆగస్టు 29: జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం పుల్లూరు గ్రామ శివారులో గల అలంపూర్ చౌరస్తాలో రూ.మూడు కోట్ల విలువైన సీలింగ్ భూమిని ఓ వ్యక్తి ప్లాటుగా మార్చి కారుచౌకకు కొట్టేసిన ఘటనపై 'ఆంధ్రజ్యోతి'లో 'సీలింగ్ భూమి స్వాహా' అన్న శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సర్వే నెంబరు 273ఆ/1లో జరిగిన ఈ బాగోతంపై సదరు శాఖ అధికారులతో నివేదిక తెప్పించుకుంటామని, తప్పకుండా ప్రభుత్వ భూములను కాపాడుతామని 'ఆంధ్రజ్యోతి'తో చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉండవల్లి తహసీల్దార్ సలీముద్దీన్ సర్వేయర్ రాఘవేంద్ర, ఆర్ఐ నాగరాజుతో కలిసి అలంపూర్ రోడ్డు పక్కన ఉన్న సదరు సీలింగు భూమిని గురువారం ఉదయమే పరిశీలించారు. అక్కడ ఎలాంటి శిథిలమైన భవనం ఆనవాళ్లు కనిపించలేదు. సర్వే నెంబరు 250/సీ సీలింగు భూమిలో చిన్నపాడుపడ్డ బంకు మాత్రమే కనిపించింది. రిజిస్ట్రార్ డాక్యుమెంటులో చిన్నబంకు ఫొటో పెట్టి, శిథిలమైన ఇల్లు తాలుకు ఖాళీ స్థలంగా రిజిస్టర్ చేయడం ఏంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనంతరం కొనుగోలు చేసిన వ్యక్తిని సదరు ప్రాంతానికే పిలిచి, విచారించారు. రిజిష్టర్ చేయించుకున్నది మీరేనా? అని అలంపూర్ చౌరస్తాకు చెందిన ఓ వ్యక్తిని తహసీల్దారు సలీముద్దీన్ అడుగగా తానేనని ఆ వ్యక్తి ఖాళీ డబ్బా చూపించాడు. దీనిని శిథిల భవనం ఎలా అంటారని తహసీల్దార్ ప్రశ్నించారు. కనీసం మీరు కొనుగోలు చేసిన ప్లాటు హద్దులు చూపాలని అడిగారు. ఏ ఆధారాలతో కొనుగోలు చేశారో వాటన్నింటిని తీసుకుని కార్యాలయానికి రావాల్సిందిగా తహసీల్దారు ప్లాటును రిజిష్టర్ చేసుకున్న వ్యక్తిని ఆదేశించారు.

ఫొటో చూపించింది ఒక సర్వే నెంబర్.. రిజిస్టర్ చేసుకున్నది మరో సర్వే నెంబర్

ఈ పరిశీలనలో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. సదరు వ్యక్తి రిజిష్టర్ చేసుకున్నది సర్వేనెంబరు 273ఆ/1లోని సీలింగు భూమి అయితే, రిజిష్టర్ డాక్యుమెంటులో సమర్పించిన ఫొటో మాత్రం పక్క సర్వే నెంబరు అయిన 250/సీ సీలింగు భూమి కావడం గమనార్హం. ఈ విషయం గుర్తించిన అధికారులు విస్మయం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ సలీముద్దీన్ 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ.. ఆ భూమి ముమ్మాటికి సీలింగు భూమేనని, ఆ భూమిని పరిస్థితులలో కొనుగోలు చేయొద్దని చెప్పారు. రిజిస్టర్ చేసుకున్నది సర్వే నెంబర్ 273ఆ/1లోనైతే.. అతను సమర్పించిన ఫొటో మరో సీలింగు భూమి సర్వే నెంబర్ 250/సీలో ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. ఈ వ్యవహారంలో అనుభవదారులకు కూడా నోటీసులు ఇస్తామని తెలిపారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపించిన అనంతరం తదుపరి చర్యలుంటాయని అన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

బాలానగర్, ఆగస్టు 29: అప్పుల బాధతో రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం పర్వతార్ గ్రామానికి చెందిన రాములు(38) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న రాములు అత్తగారి ఊరు రాజాపూర్‌కు వచ్చాడు. గురువారం తెల్లవారుజామున బాలానగర్ మండల కేంద్రంలోని పెద్దాయపల్లి చౌరస్తాలో చింత చెట్టుకు ఉరేసుకున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపాజీ తెలిపారు.

సేల్స్ రంగంలో రాణించాలనుకునే యువతి, యువకులకు చక్కటి అవకాశం
మీరు చేయవలసినదల్లా ఆంధ్రజ్యోతి దినపత్రికకు చందాదారులను చేర్పించటమే
ఆసక్తి, ఉత్సాహముగల అభ్యర్థులకు సేల్స్ రంగంలో... మెళుకువలు నేర్పించి తగిన శిక్షణ ఇవ్వబడును.
- బుక్ చేసిన కాపీ ఒక్కింటికి రూ. 200/- చొప్పున కమీషన్ ఇవ్వబడును.
- ప్రతి ఒక్కరు నెలకు సుమారు రూ. 20,000/- పైన ఆదాయం పొందే అవకాశం కలదు.
- ప్రయాణపు ఖర్చులు అదనంగా ఇవ్వబడును.

-: అర్హతలు :-
- 19 సం.రాల నుండి 30 సం.రాల మధ్య ఉండాలి
- తెలుగు అనర్గళంగా మాట్లాడగలగాలి.
- పదవ తరగతి ఫెయిల్ / పాస్, ఆపైన

పైన తెలియజేసిన నిబంధనల ప్రకారం గద్వాల జిల్లాలో పనిచేసేందుకు ఉత్సాహం కలిగిన అభ్యర్థులు ఈ దిగువ తెలియజేసిన అడ్రస్‌కు హాజరు కాగలరు.
ఇంటర్వ్యూ తేదీ : 30-08-2024, శుక్రవారం
సమయం : ఉ॥ 10.00 గం॥ల నుండి 2.00ల వరకు
ఇంటర్వ్యూ జరుగు ప్రాంతం
ఆంధ్రజ్యోతి కార్యాలయం : రాజీవ్ మార్గ్, గద్వాల ACO: 9985404383
అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 9985411170

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

WANTED
SARDS కర్నూలు ఆధ్వర్యంలో గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టులో పనిచేయుటకు డిప్లమా, డిగ్రీ (అగ్రికల్చర్), ప్రకృతి వ్యవసాయంలో అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. పూర్తి బయోడేటాను sards2023@gmail.cm పంపగలరు. Cell: 83286 72020.
AJL-186448

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ANDHRA JYOTHI CLASSIFIEDS
3+1 Scheme
ప్రతి 4 లైన్లకు 200/- రూ॥
9985411175
9550413644
ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

త్వరలో సెట్విన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

- ఇక్కడ శిక్షణ పొందిన వారికి ఉద్యోగావకాశాలు
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి
- సెట్విన్ చైర్మన్‌తో కలిసి భవనం పరిశీలన



జడ్చర్లలో సెట్విన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయబోయే భవనాన్ని పరిశీలిస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, ఎండీ వేణుగోపాల్‌రావు

జడ్చర్ల, ఆగస్టు 29: సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని జడ్చర్లలో అక్టోబరు మొదటి వారంలో ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి తెలిపారు. సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, ఎండీ వేణుగోపాల్‌రావులతో కలిసి గురువారం శిక్షణ కేంద్రం నిర్వహణకు అనుకూలంగా ఉన్న భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలేపల్లి సెజ్‌లోని పరిశ్రమలలో స్థానికులకు స్కిల్ లేదంటూ ఉద్యోగ అవకాశం కల్పించడం లేదని అన్నారు. సెట్విన్ ద్వారా శిక్షణ పొంది, సర్టిఫికెట్ ఉంటే సెజ్‌లో ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. సెట్విన్ శిక్షణ కేంద్రంలో 60 కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. సెట్విన్ సర్టిఫికెట్‌కు మిడిల్ ఈస్ట్ కంట్రీలలో సైతం ఎంతో ప్రాధాన్యం ఇస్తారని, స్వయం ఉపాధితో పాటు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. సెట్విన్ ఎండీ వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో సెట్విన్ 1978 నుంచి పని చేస్తుందన్నారు. ఇప్పటికే 23 బ్రాంచీలలో ప్రతీ సంవత్సరం 20 వేల మందికి పైగా వివిధ కోర్సులలో శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం జహీరాబాద్, జడ్చర్లలో త్వరలో శిక్షణ కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, జరీవర్క్, టెక్నికల్ కోర్సులు, కంప్యూటర్ కోర్సులు, కంప్యూటర్ హార్డ్‌వేర్, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. జడ్చర్లలో ఏర్పాటు చేయబోయే శిక్షణ కేంద్రంలో ప్రతీ సంవత్సరం 1500 మంది నుంచి 2,000 మంది నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఏడు, పది తరగతులు చదివిన వారితో పాటు ఇంటర్, డిగ్రీ చదివిన వారికీ కోర్సుల వారీగా శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సాధారణ రుసుముతో శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిత్యానందం, మాలిక్ షాకీర్, బుక్క వెంకటేశ్, అశోక్‌యాదవ్, గోప్లాపూర్ యాదయ్య, కుమ్మరి రాజు, సర్ఫరాజ్, వంశీచారి, పెద్ది బాలకృష్ణ తదితరులున్నారు.

బహిరంగ ప్రకటన
ICICI Bank
నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను సెప్టెంబర్ 09, 2024న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అదే నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదిలాబాద్-రాజీవ్ నగర్	
664805601460	[illegible]
శాఖ పేరు: [illegible]	
069505011386	[illegible] బాల కృష్ణ
069505010339	[illegible]
069505004574	[illegible] మమత
శాఖ పేరు: [illegible]	
222605000119	[illegible] ప్రవీణ్ కుమార్
శాఖ పేరు: [illegible]	
222705000145	[illegible]
222705000141	చింతల గౌరయ్య
శాఖ పేరు: [illegible]	
395505004791	[illegible] బాపు రావు
శాఖ పేరు: భూపాలపల్లి	
440005002043	శ్రీరాముల నాగరాజు
440005002021	[illegible] పోచయ్య
440005001804	మంతెన సతీష్
శాఖ పేరు: [illegible]	
220105001593	[illegible] హరిత
శాఖ పేరు: గజ్వేల్	
774105000934	[illegible] మహేందర్
774105000689	[illegible] గిరి ప్రసాద్
774105000680	[illegible] శ్రీనివాస్ రెడ్డి
774105000162	[illegible] సతీష్
శాఖ పేరు: [illegible]	
431405000921	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-లంగర్ హౌస్	
236405001276	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-సైనిక్ పూరి	
232105001255	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్, [illegible]	
111705001964	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-చందానగర్	
058805006909	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
000805027418	ఎన్ నరేందర్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్-పంజాగుట్ట	
020205007939	సయ్యద్ అమాన్ [illegible]

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
112405001986	[illegible]
శాఖ పేరు: [illegible]	
286305001077	[illegible]
శాఖ పేరు: జడ్చర్ల, ఆంధ్రప్రదేశ్	
351405009614	[illegible]
శాఖ పేరు: జగిత్యాల	
280805008952	[illegible]
280805006994	[illegible]
280805004243	[illegible]
శాఖ పేరు: [illegible]	
412705001645	[illegible]
412705003840	[illegible]
శాఖ పేరు: [illegible]	
069605018855	[illegible]
069605017598	[illegible] ఆనంద్ రెడ్డి
069605017624	[illegible] కుమార్
శాఖ పేరు: [illegible], తెలంగాణ	
363305003044	గండారపు రాంబాబు
363305003140	[illegible] కృష్ణ
శాఖ పేరు: [illegible], నిజాంపేట్	
180505003029	శివ కుమార్ త్రిపాఠి
శాఖ పేరు: మహబూబ్ నగర్	
068905031812	[illegible]
శాఖ పేరు: మణికొండ, తెలంగాణ	
322205002621	[illegible]
శాఖ పేరు: [illegible]	
771905000844	[illegible]
771905000218	[illegible]
శాఖ పేరు: మెదక్	
069005023988	[illegible]
069005020157	సింగారం అరుణ కుమారి
శాఖ పేరు: [illegible]	
280605008387	[illegible]
శాఖ పేరు: మోహన్ రావు పేట	
220805001696	[illegible] శశి కుమార్
220805001629	[illegible]
శాఖ పేరు: [illegible]	
380005006027	[illegible]
380005001710	[illegible]
శాఖ పేరు: [illegible]	
092105026901	[illegible]
753505001347	[illegible]
శాఖ పేరు: నిజామాబాద్, [illegible]	
354705001526	సయ్యద్ [illegible] పాషా
354705001284	[illegible]

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: పెద్దపల్లి	
749205002178	ఎల్లందుల సరేష్
749205001920	[illegible]
749205002143	[illegible]
శాఖ పేరు: [illegible]	
068305020622	[illegible]
068305019700	[illegible]
068305019593	[illegible]
068305019590	[illegible] ప్రదీప్ కుమార్
శాఖ పేరు: సంగారెడ్డి	
131205010463	[illegible]
131205006495	[illegible] జయ రాములు
131205008638	[illegible] జయ రాములు
శాఖ పేరు: సిద్దిపేట	
069105022693	[illegible]
069105022482	[illegible]
069105022432	[illegible] కుమార్ శెట్టి
069105022439	[illegible]
069105022516	[illegible]
069105016619	[illegible]
శాఖ పేరు: [illegible]	
221105001408	[illegible]
శాఖ పేరు: [illegible]	
221205000784	[illegible]
శాఖ పేరు: సూర్యాపేట	
280705008628	మహమ్మద్ గౌస్ బాబా
280705008617	[illegible]
శాఖ పేరు: [illegible]	
132005002819	[illegible] జయ చంద్ర
శాఖ పేరు: [illegible]	
222405000966	[illegible]
శాఖ పేరు: వికారాబాద్	
395805003436	[illegible]
శాఖ పేరు: వరంగల్	
020105012372	[illegible] గంగ రాములు
శాఖ పేరు: జహీరాబాద్	
083605013524	[illegible]
శాఖ పేరు: [illegible]	
069705021641	[illegible]
శాఖ పేరు: [illegible], ఒడిశా	
368905008495	[illegible]
శాఖ పేరు: [illegible]	
400105003470	[illegible]

తేదీ:30.08.2024
ప్రదేశము : మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, జయశంకర్ (భూపాలపల్లి), హనుమకొండ, జనగాం, వరంగల్, ఆదిలాబాద్, నిర్మల్, మెదక్, సిద్దిపేట, హైదరాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న (సిరిసిల్ల), జగిత్యాల, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, నారాయణపేట, వనపర్తి, కామారెడ్డి, నిజామాబాద్.
సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున





చికిత్స పొందుతూ రైతు మృతి

గట్టు, ఆగస్టు 29 : విద్యుదాఘాతంతో తీవ్రంగా గాయపడిన రైతు చికిత్స పొందుతూ మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చాగదోణ గ్రామానికి చెందిన రైతు మునిస్వామి (34) బుధవారం తన పొలంలోని మినీ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫ్యూజు వేసేందుకు వెళ్లాడు.

ఫ్యూజు పెడుతుండగా విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు ఆయనను కర్నూల్ అసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. రైతుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.













చెంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

● ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్ తేజావత్



అమరగిరిలో చెంచులతో మాట్లాడుతున్న బెల్లయ్యనాయక్, ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

కొల్లాపూర్, ఆగస్టు 29: చెంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం చేకూరేలా కృషి చేస్తానని ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ పేర్కొన్నారు. గురువారం రాత్రి మండల పరిధిలోని అమరగిరి గ్రామాన్ని ఎంపీ మల్లు రవి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి సందర్శించారు. ట్రైకార్ సంస్థ నుంచి చెంచులకు అందుతున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. చెంచులకు తాము ఎప్పుడు అండగా ఉంటామని బెల్లయ్యనాయక్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం దృష్టికి చెంచుల సమస్యలు తీసుకువెళ్లి వాటిని పరిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరుతామని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు.

● కాంగ్రెస్ సీనియర్ నాయకుడి పాడె మోసిన ఎంపీ, ఎమ్మెల్యే

మండల పరిధిలోని ఎల్లూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కంటె శివన్న గురువారం మృతి చెందాడు. ఆయన మృతదేహానికి పూలమాల వేసి ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం కంటె శివన్న పాడెను ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మోసి కడసారి వీడ్కోలు పలికారు.

ఐటీడీఏ కార్యాలయం పరిశీలన

మన్ననూర్: అమ్రాబాద్ మండలం మన్ననూరు ఐటీడీఏ కార్యాలయాన్ని ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ గురువారం పరిశీలించారు. చైర్మన్‌గా ఎన్నికైన తర్వాత మొదటి సారిగా డాక్టర్ మల్లురవి, డాక్టర్ వంశీకృష్ణతో కలిసి నల్లమల ప్రాంత పర్యాటకానికి వచ్చారు. ఆయనకు మన్ననూరు అటవీ క్యాంపు కార్యాలయం వద్ద చెంచు, గిరిజన సంఘాల నాయకులు పూల బొకే, శాలువాలతో స్వాగతం పలికారు. అనంతరం అటవీశాఖ అతిథి గృహం, ఐటీడీఏ కార్యాలయాల్లో ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో రోహిత్ గోపిడి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో కలిసి చెంచు గిరిజనుల అభివృద్ధి కోసం గతంలో ట్రైకర్ ద్వారా అందిన రుణాలు, ప్రస్తుతం అందించాల్సిన రుణాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చెంచు సేవా సంఘం నాయకులు ట్రైకార్ చైర్మన్‌ను చెంచులకు ఎక్కువ మొత్తంలో యూనిట్లు మంజూరు చేసి రుణాలు ఇవ్వాలని కోరారు. జిల్లా చెంచు సేవా సంఘం అధ్యక్షుడు నాగయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు దాసరి శ్రీనివాసులు, చెంచు సేవా సంఘం నాయకులు శంకరయ్య, రాజేంద్ర ప్రసాద్, పెద్దిరాజు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ బడిలో చదివించాలి



పిల్లలను బడిలో చేర్పించాలని కోరుతున్న హెచ్ఎం ఇందిరాదేవి

హన్వాడ, ఆగస్టు 29 : ప్రభుత్వ బడిలో మంచి విద్యను అందిస్తున్నామని, మా బడిలో పిల్లలను చేర్పించాలని కొత్తపేట జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాదేవి పిల్లల తల్లిదండ్రులను కోరారు. గురువారం పూజారితండాలో ఇంటింటికీ తిరిగి ప్రైవేట్ పాఠశాలల కన్నా మంచి విద్యాబోధన అందిస్తున్నామని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఆదమరిస్తే.. ప్రమాదమే

- వర్షాలకు కోసుకుపోయిన శ్రీశైలం-హైదరాబాద్ ఘాట్‌రోడ్డు



కోతకు గురై గోతి ఏర్పడిన కుంచోని మూల ఘాట్ రోడ్డు

మన్ననూర్, ఆగస్టు 29: నిత్యం శ్రీశైలం మద్దిమడుగు వైపు వెళ్లి వచ్చే రహదారులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలకు శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన రహదారి ఘాటు రోడ్డు పలు చోట్ల కోతకు గురైంది. మహబూబ్‌నగర్ నుంచి మద్దిమడుగు, శ్రీశైలానికి వెళ్లే దారిలో ఇరుకైన ఘాట్ రోడ్డు వర్షాల తాకిడికి రోడ్డు దెబ్బతిన్నది. రోడ్డు సైడుకు గోతులు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఎదురెదురుగా వచ్చే రెండు వాహనాలు సైడ్ తీసుకునే క్రమంలో ప్రమాదం చోటు చేసుకునే ఆస్కారం ఉంది. అలాగే చీకటి వేళల్లో ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు రోడ్డు సైడ్ దిగే క్రమంలో వాహనం కింద పడి ప్రమాదం జరిగే ఆస్కారం ఉంది. అలాగే ప్రతాపరుద్రుని కోట ఘాట్ రోడ్డు, మన్ననూరు నుంచి శ్రీశైలం వెళ్లే ఘాట్ రోడ్డు కోతకు గురయ్యాయి. రహదారి మెయింటెనెన్స్ పనులు చేయాల్సిన జాతీయ రహదారుల అధికారులు స్పందించడం లేదని నల్లమలవాసులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి ఘాట్‌రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి తారు వేయాలని కోరుతున్నారు.

మద్దూర్ సంత వర్షం పాలు

- భారీగా కురిసిన వర్షంతో కొట్టుకుపోయిన కూరగాయలు



కూరగాయలను ఏరుకుంటున్న మహిళ

మద్దూర్, ఆగస్టు 29 : మద్దూర్ సంత వర్షం పాలైంది. గురువారం జరిగిన సంతలో సాయంత్రం అకస్మాత్తుగా కురిసిన వర్షం వ్యాపారస్తులను నష్టాల పాలు చేసింది. మార్కెట్‌లో విక్రయానికి సిద్ధంగా ఉంచిన కూరగాయలు వర్షంతో కొట్టుకొని పోయాయి. పై నుంచి పెద్దగా వచ్చిన వర్షం నీటిలో కూరగాయలు కొట్టుకుపోగా వ్యాపారస్థులు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. సంతకు వచ్చిన వినియోగదారులు కొట్టుకుపోతున్న కూరగాయలను వర్షాన్ని లెక్క చేయకుండా ఏరుకోవడం గమనార్హం.

ఉట్ల మహోత్సవం

అచ్చంపేటటౌన్ , ఆగస్టు 29: కృష్ణాష్టమి పురష్కరించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఉట్ల కోనేరు వద్ద గురువారం యాదవుల ఆధ్వర్యంలో ఉట్ల మహోత్సవం ఘనం గా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామనాథం, నూనె నారాయణ పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉట్లు కొట్టేందుకు యువకులు ఉత్సాహం చూపారు.

నిరుద్యోగ యువతకు వరం ఏటీసీ

» రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి

» ఏటీసీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన



ఏటీసీ భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి టౌన్, ఆగస్టు 29 : నిరుద్యోగ యువతీ, యువకులకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) వరం లాంటిదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాల దగ్గర ఏటీసీ సెంటర్ నిర్మాణం కోసం ఆయన స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటీసీ భవనాన్ని జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాల వద్ద రూ.6.75 కోట్లతో అధునాతన హంగులతో నిర్మించబోతున్నామని అన్నారు. విద్యార్థుల నైపుణ్యాలను బట్టి ఆరు టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, నందిమల్ల యాదయ్య, ఎల్లస్వామి, ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, అజయ్, యశ్వంత్, అరవింద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఆసుపత్రి సీజ్



పెబ్బేరులోని ప్రైవేటు ఆసుపత్రిని సీజ్ చేస్తున్న జిల్లా వైద్యాధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పెబ్బేరు రూరల్, ఆగస్టు 29 : వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారులు సీజ్ చేశారు. ఆసుపత్రిలో మూడు రోజుల పాటు ఓ బాలుడికి చికిత్స చేయగా అతను మృతి చెందాడు. బాలుడి మృతిపై 'ఆంధ్రజ్యోతి'లో 'వైద్యం వికటించి బాలుడి మృతి' శీర్షికన వార్తా కథనం ప్రచురితం కావడంతో జిల్లా వైద్యాధికారులు స్పందించారు. ఘటనపై జిల్లా వైద్య సహాయ సంచాలకులు శ్రీనివాసులు, మాస్ మీడియా అధికారి చంద్రయ్యగౌడ్ విచారణ జరిపి ప్రైవేటు ఆసుపత్రిని సీజ్ చేశారు. ఆసుపత్రి వైద్యుడిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.

భూదాన్ భూములను రక్షించాలి

» రాష్ట్ర సర్వోదయ మండలి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గిరిప్రసాద్



కలెక్టరేట్‌లోని అడ్మినిస్ట్రేటివ్ అధికారికి వినతిపత్రం ఇస్తున్న సర్వోదయ మండలి సభ్యులు

వనపర్తి టౌన్, ఆగస్టు 29 : ఉమ్మడి పాలమూరు జిల్లాలోని భూదాన్ భూములను రక్షించాలని రాష్ట్ర సర్వోదయ మండలి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గిరిప్రసాద్ అన్నారు. గురువారం వనపర్తి కలెక్టరేట్‌లోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు సర్వోదయ మండలి కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 41 వేల ఎకరాల భూదాన భూములు ఉండగా, అందులో 10 వేల ఎకరాలు పంపిణీ చేశారని, తక్కిన 31 వేల ఎకరాల్లోని భూములు పలుచోట్ల ఆక్రమణలకు గురయ్యాయని అన్నారు. వాటిని రక్షించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భూదాన భూముల్లో తహసీల్దార్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ఇలా చేయడం వల్ల అన్యాక్రాంతం కాకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో సర్వోదయ మండలి కమిటీ సభ్యులు రమేష్, శ్రీరాం, గోపాలకృష్ణ, గోపాల్, బాలస్వామి, వెంకటరమణ ఉన్నారు.


మల్లెపల్లిలో డెంగీ కేసు నమోదు



మల్లెపల్లి గ్రామంలో నిలిచిన మురుగు నీటిలో ఫినాయిల్ చల్లుతున్న వైద్య సిబ్బంది

ఊట్కూర్, ఆగస్టు 29 : నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం మల్లెపల్లి గ్రామంలో డెంగీ కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త రాధ కూతురు అక్షిత వారం క్రితం తీవ్ర జ్వరంతో నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం ఎస్‌వీఎస్ ఆసుపత్రిలో డెంగీ జ్వరం వచ్చినట్లు నిర్ధారించడంతో అక్కడి నుంచి హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రస్తుతం చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న జిల్లా వైద్య సిబ్బంది ఆదేశాలతో గురువారం గ్రామానికి రాపిడ్ రెస్పాన్స్ టీం, ఊట్కూర్ ఆసుపత్రి వైద్య బృందం చేరుకొని డెంగీ సోకిన అక్షిత ఇంట్లో దోమల నివారణ కోసం మందు పిచుకారి చేశారు. అలాగే చుట్టుపక్కల ఉన్న 52 ఇండ్లల్లో ఇంటింటి సర్వే చేశారు. డాక్టర్ భవాని, ఎంపీహెచ్‌వో విజయ్‌కుమార్ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా రాపిడ్ రెస్పాన్స్ టీం పర్యవేక్షకులు శంకర్, నర్సిములు, ఆరోగ్య కార్యకర్తలు మహేశ్వరి, ఆశ కార్యకర్త సుష్మిత తదితరులు పాల్గొన్నారు.

మన్ననూర్‌లో వన ప్రవేశం



మన్ననూరులో వన ప్రవేశానికి వెళ్తున్న మహిళలు

మన్ననూర్, ఆగస్టు 29 : అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో గురువారం వన ప్రవేశాన్ని నిర్వహించారు. గ్రామంలో ఏటా శ్రావణమాసంలో ఒక రోజు కుటుంబ సభ్యులతో కలిసి అడవిలోకి వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. అదే ఆనవాయితీ కొనసాగింపుగా గ్రామస్థులంతా మన్ననూరు పొలిమేరలో గల దుర్వాసుల చెరువు సమీప వ్యవసాయ పొలాలు, అడవిలోకి వెళ్లి అక్కడే వంటకాలు చేసుకున్నారు. ఈ ఏడాదంతా గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుతూ కులదేవతలు లింగమయ్య, మాలలమ్మ, పెద్దమ్మ, పోషమ్మ దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. అనంతరం సామూహికంగా కుటుంబ సభ్యులతో కలిసి వనభోజనాలు చేశారు. రోజంతా అడవిలో సరదాగా గడిపి సాయంత్రం ఇళ్లకు చేరుకున్నారు.

సైబర్ నేరస్తుల ముఠా పట్టివేత

» ఎనిమిది మంది అరెస్టు... వారిలో ఇద్దరు మైనర్లు

» నిందితుల నుంచి రూ.10 లక్షల విలువ చేసే వస్తువులు, నగదు జప్తు

» నేరస్తులంతా వనపర్తి వాసులే

» ఎస్పీ రావుల గిరిధర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి క్రైమ్, ఆగస్టు 29 : ప్రభుత్వ, ప్రైవేటు రుణాలకు దరఖాస్తు చేసుకునే వారిని టార్గెట్ చేస్తు మోసం చేస్తున్న ఓ సైబర్ ముఠాను అరెస్టు చేసినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్పీ వివరాల మేరకు.. కొత్తకోటకు చెందిన కుమ్మరి రాజు అనే వ్యక్తి ఈ ఏడాది జనవరి నెలలో ముద్ర విశ్వకర్మ లోనుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు పెట్టుకున్నాడు. గత ఏడవ నెలలో సైబర్ నేరగాళ్లు ఒక వాట్సాప్ నెంబర్ నుంచి అతని వాట్సాప్ నెంబర్‌కు పీఎం విశ్వకర్మ లోన్ మంజూరు అయిందని డబ్బులు పంపాలని మెసేజ్ పంపగా అతను గూగుల్‌పే, ఫోన్‌పే నంబర్ల ద్వారా రెండు విడతలలో రూ.12,250, పంపించాడు. టాక్స్ రూ.9వేలు కట్టాలని మెసేజ్ రాగా అనుమానం వచ్చిన బాధితుడు కొత్తకోట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా పెద్దమందడి మండలం జంగమాయపల్లి గ్రామానికి చెందిన కురుమూర్తి అనే యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో అతను నేరాన్ని అంగీకరించాడు. అతని ద్వారా పూర్తి వివరాలు రాబట్టగా ప్రధాన సూత్రధారి అయిన నర్సింగ్ నాయక్ అనే వ్యక్తి వనపర్తిలో ఉంటాడని నేరం ఒప్పుకోగా వెంటనే అతనిని అదుపులోకి తీసుకోవడంతో పాటు రమేష్, రాములు, ఉమేష్, వీరేష్‌తో పాటు ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ వివరించారు. వీరంతా కలిసి ముద్రలోన్, ఇతర లోన్ యాప్‌ల ద్వారా దరఖాస్తుదారుల వివరాలు, పేరు, ఫోన్ నంబర్, చిరునామా, ఈమెయిల్ ఐడీ, అప్లికేషన్ చేసుకున్న తేదీ, ఎంత లోన్ కావాలని తదితర వివరాలు ఎక్సెల్ ఫైల్‌ను బీహార్‌కు చెందిన రోహిత్ ద్వారా నర్సింగ్‌నాయక్ సేకరించాడు. ఈ ముఠాతో కలిసి నర్సింగ్‌నాయక్ అతని నుంచి తీసుకున్న డేటాలో ఉన్న కస్టమర్లకు ఫోన్ చేసి రుణం మంజూరు, ఇతరత్రా చార్జీల పేరిట దాదాపు రూ.10వేల నుంచి రూ.40 వేల వరకు తీసుకుని ఒక ఫేక్ డాక్యుమెంట్ పంపి ఉపయోగించిన ఫోన్లను స్విచాఫ్ చేస్తు వస్తున్నారన్నారు. బాధితుల నుంచి కొట్టేసిన డబ్బుల్లో రోహిత్‌కు 50 శాతం, నర్సింగ్‌కు 25 శాతం, మిగతా 25 శాతం టీం సభ్యులందరికీ పంచుకుంటు వస్తున్నట్లు తెలిపారు. కొత్తకోటలో నమోదైన ఈ కేసు విచారణను సైబర్ సెక్యూరిటీ ద్వారా ఉమ్మడిగా దర్యాప్తు చేసి నేరస్తులను గుర్తించినట్లు తెలిపారు. వీరంతా ఇప్పటివరకు సుమారు 250 మందిని మోసగించి రూ.20 లక్షలు కాజేశారని తెలిపారు. ఈ కేసులో మొత్తం ఎనిమిది మందిని అరెస్టు చేయగా అందులో ఇద్దరు మైనర్లు ఉన్నారని చెప్పారు. వారి నుంచి మొత్తం 26 ఫోన్లు, 22 సిమ్ కార్డులు, ఐదు ద్విచక్ర వాహనాలు, రూ.85 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు మొత్తం వీటి విలువ సుమారు రూ.10 లక్షలు ఉంటుందని వివరించారు. ప్రజలంతా రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాన్ని దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఏఎస్పీ రామదాసు తేజావత్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సైబర్ డీఎస్పీ రత్నం, కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్సై మంజునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

చెరువులు, కుంటలను కాపాడాలి

» రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య

జడ్చర్ల, ఆగస్టు 29 : ఆక్రమణకు గురవుతున్న చెరువులు, కుంటలను కాపాడాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. జడ్చర్ల పట్టణంలోని అంబేడ్కర్ కళాభవన్‌లో గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మునిసిపల్‌లోని ఆరు చెరువులు, కుంటలను రక్షించాలని కోరుతూ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మునిసిపాలిటీలోని నల్లకుంట, మురుగవానికుంట, నల్లచెరువు, ఊరకుంట, బండమీదిపల్లి తూముకుంటలను కాపాడాలని, లేనిపక్షంలో రాబోయే కాలంలో నీటి ఎద్దడి తలెత్తుతుందని అన్నారు. చెరువులు, కుంటలు 90శాతం ఆక్రమణకు గురయ్యాయని, శికం (ఎఫ్‌టీఎల్), బఫర్‌జోన్‌లు ఆక్రమణకు గురయ్యాయని, రాజకీయ నాయకుల మద్దతుతోనే జరిగాయని ఆరోపించారు. నల్లకుంట చెరువులో ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న కట్టడాలను వెంటనే కూల్చివేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఊర చెరువును అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించిన మాదిరిగా అన్ని చెరువులు, కుంటలను పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉమాశంకర్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు యాదగిరి, బాగికృష్ణయ్య, నడిమింటి శ్రీనివాసులు, బూర్గుపల్లి కృష్ణయాదవ్, చాంద్‌ఖాన్, వడ్ల శేఖర్, వెంకటేశ్, రమేశ్ నాయక్, లోకేష్ నాయక్, భీంరాజ్, వెంకటయ్య, రాజేందర్, శ్రీనివాసులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల సమస్యలపై విచారణ

» ఉన్నతాధికారులకు నివేదిస్తానని కార్మికులకు జడ్పీ సీఈవో హామీ



జడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న మునిసిపల్ కార్మికులు

జడ్చర్ల, ఆగస్టు 20 : జడ్చర్లలో మునిసిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్ ఆదేశాల మేరకు జడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి గురువారం విచారణ చేపట్టారు. జడ్చర్ల మునిసిపాలిటీలో పని చేస్తున్న కార్మికులు 22 రోజులుగా సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తుండగా, ఆ మునిసిపల్ కమిషన్ పట్టించుకోవడం లేదంటూ కార్మికులు ఇటీవల కలెక్టర్ విజయేందిర బోయికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు జడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి గురువారం జడ్చర్లకు వెళ్లి మునిసిపల్ కార్మికులతో విచారించారు. రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వాలని సూచించడంతో కార్మికులంతా లిఖిత పూరకంగా మునిసిపల్ కమిషనర్ రాజయ్య, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్‌లు వేధింపులకు పాల్పడిన తీరును రాసిచ్చారు. తమపై మునిసిపల్ కమిషనర్ కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, మహిళ కార్మికులతో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్భాషలాడుతున్నాడంటూ జడ్పీ సీఈవోకు కార్మికులు వివరించారు. కార్మికులు ఇచ్చిన ఫిర్యాదులను కలెక్టర్‌కు నివేదించనున్నట్లు జడ్పీ సీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి, సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, యూనియన్ అధ్యక్షుడు వెంకటేశ్, కృష్ణ, మహేష్, విజయ్‌సాగర్, కేశవులు, రాజు, రమేశ్, అంజమ్మ, దేవమ్మ, లక్ష్మమ్మ, జంగమ్మ, స్వరూప ఉన్నారు.

వెలుగొమ్ములలో వైద్య శిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మిడ్జిల్, ఆగస్టు 29 : 'మంచం పట్టిన పల్లెలు' అనే కథనానికి స్పందించిన మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శివకాంత్ ఆధ్వర్యంలో గురువారం వెలుగొమ్ముల గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో ప్రజలు వైరల్‌ఫీవర్‌తో పాటు విష జ్వరాల బారిన పడిన విషయం తెలుసుకున్న వైద్యులు ప్రజలకు రక్త, షుగర్, బీపీతో పాటు పలు పరీక్షలు చేశారు. అవసరమున్న వారికి మందులను అందజేశారు. గ్రామంలోని ఎక్కువ మొత్తంలో కాళ్ల, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి మందులను అందజేసినట్లు డాక్టర్ శివకాంత్ తెలిపారు. వివిధ చికిత్సలు అవసరమున్న నలుగురిని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో 150 మందికి పైగా ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని వైద్య సేవలందించిన వైద్యులను, సిబ్బందిని గ్రామస్థులు శాలువాలతో సన్మానించారు. డాక్టర్ శశాంక్, ల్యాబ్ టెక్నీషియన్ నాగరాజు, హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య, జంగయ్య, సంపత్‌కుమార్, ఏఎన్ఎం అంజలమ్మ, నాయకులు సత్యనారాయణగుప్తా, మన్యం, శ్రీధర్‌రావు, శేఖర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, బాలరాజు గౌడ్, సాయన్న, రవీందర్‌రెడ్డి, కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి రాజశ్రీ, ఆశ వర్కర్లు రాధిక, యాదమ్మ, వరలక్ష్మీ, సునీత, పుష్పమ్మ ఉన్నారు.

దొంగతనానికి పాల్పడిన వ్యక్తికి రిమాండ్

శ్రీరంగాపురం, ఆగస్టు 29 : వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం నాగరాల గ్రామంలో ఈనెల 26న ఓ ఇంట్లో తాళం పగలగొట్టి తులం బంగారు చోరీ చేసిన అదే గ్రామానికి చెందిన కావలి గురుప్రసాద్‌ను రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీ

- యువకుడికి గాయాలు

పాన్‌గల్, ఆగస్టు 29 : వనపర్తి జిల్లా పాన్‌గల్ మండల కేంద్రంలోని మహంకాళి వైన్స్ ఎదురుగా ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొని ఓ యువకుడికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన శివకుమార్ గురువారం వైన్‌షాపు నుంచి గ్రామంలోకి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వనపర్తి నుంచి కొల్లాపూర్‌కు వెళ్తున్న కొల్లాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ ప్రైవేటు బస్సు ఢీకొట్టింది. ప్రమాదంలో శివకుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. జరిగిన ఘటనపై పోలీసులను సంప్రదించగా తమకెలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

వైభవంగా లక్ష బిల్వార్చన

» శివనామస్మరణతో మార్మోగిన మరికల్ పట్టణం



బిల్వార్చనలో పీఠాధిపతులు



బిల్వార్చనలో పాల్గొన్న దంపతులు

మరికల్, ఆగస్టు 29 : మరికల్ పట్టణంలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం లక్ష బిల్వార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఉదయం స్వామి వారికి అర్చకులు వేద మంత్రోచ్చరణల మధ్య మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష బిల్వార్చన కార్యక్రమంలో వంద మంది దంపతులు పాల్గొని స్వామి వారికి బిల్వ పత్రం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మరికల్ పట్టణం శివనామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐదు మంది పీఠాధిపతులు పంచమ సిద్ధిలింగ స్వామి, గురుపాద స్వామి, శంభోలింగ స్వామి, సిద్ధలింగ స్వామి, శాంత నంద పురోహిత్ స్వామితో పాటు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి పాల్గొన్ని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు మాట్లాడుతూ మహా శివుడికి ఎంతో ప్రీతి ప్రదమైంది బిల్వపత్రం అన్నారు. పువ్వులు, బిల్వపత్రం సమర్పిస్తే స్వామి వారికి బంగారం సమర్పించినట్టే అన్నారు. శివుడికి భక్తితో బిల్వ పత్రం సమర్పిస్తే కోరిన కోరికలు నేరవేరుస్తారని తెలిపారు. అంతకుముందు ఆలయ ముఖద్వారం నిర్మాణానికి లంబడి రాములు రూ.మూడు లక్షల నగదును ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. రాములును పూలమాల, శాలువాతో ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. భక్తులకు లక్కాకుల వీరేశం అన్నదానం చేశారు. వీరశైవ లింగాయత్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కాకుల శివకుమార్, వీరబసంతు, అయ్యప్ప, జగదీశ్వర్, వీరన్న, తిప్పయ్య, సోమనాథ్, బస్వరాజ్, అర్చకులు శరత్‌చంద్ర, సాయిశంకర్, విజయ్‌కుమార్, రేవంత్, ముకేశ్వర్, నీలకంఠ స్వాములు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

జడ్చర్ల, ఆగస్టు 29 : జడ్చర్ల మునిసిపాలిటీలోని టీచర్స్ కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిందని జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. కాలనీలో నివాసం ఉంటున్న నాగలక్ష్మి స్టాఫ్ నర్సుగా పని చేస్తున్నది. ఈ నెల 26న ఇంటికి తాళం వేసి జడ్చర్ల పట్టణంలోని పాతబజారులోని పుట్టింటికి వెళ్లింది. ఈ నెల 28న తిరిగి ఇంటికి రాగా తాళం విరగ్గొట్టి ఉందని, ఇంట్లోకి వెళ్లి చూడ గా చోరీ జరిగిందని గుర్తించినట్లు పేర్కొన్నారు. బీరువా తాళాలు పగులగొట్టి 5తులాల బంగారు వస్తువులు, 12 తులాల వెండి వస్తువులు చోరీ అయ్యాయని, వాటి విలువ రూ.95వేలు ఉంటుందని గురువారం ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు జడ్చర్ల సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అలంపూర్ చౌరస్తా, ఆగస్టు 29 : ఉండవల్లి మండల పరిధిలోని జాతీయ రహదారిపై జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు గాయపడ్డారు. ఇటిక్యాలపాడు శివారులో జాతీయరహదారిపై ఫర్ దాబా వద్ద గద్వాల నుంచి కర్నూలు వైపు బైక్‌పై వెళ్తున్న సుధాకర్ అనే వ్యక్తి అదుపు తప్పి కిందపడటంతో గాయాలయ్యాయి. హైదరాబాద్ వైపు నుంచి కర్నూలు జిల్లా లొద్దిపల్లె గ్రామానికి వెళ్తున్న శ్రావణ్ అనే వ్యక్తి ఉండవల్లి స్టేజీ వద్ద మలుపు తిరుగుతున్న ట్రాక్టర్‌ను ఢీకొన్నాడు. దీంతో అతడికి తీవ్ర గాయలయ్యాయి. ఇద్దరిని కర్నూలు ఆసుపత్రికి తరలించారు.

ఇద్దరు పిల్లలు సహా వివాహిత అదృశ్యం

» పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త

జడ్చర్ల, ఆగస్టు 29 : భార్య, ఇద్దరు పిల్లలు కనిపించడం లేదని ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడని జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. జ్యోతి, వెంకటేష్ భార్యాభర్తలు.. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరు జడ్చర్ల మునిసిపాలిటీలోని ఎర్రగుట్ట డబుల్ బెడ్‌రూం ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. ఈ నెల 28న ఉదయం పని మీద ఇంట్లో నుంచి వెళ్లి, తిరిగి సాయంత్రం వచ్చేలోగా తన భార్యా పిల్లలు కనిపించలేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. పరిసర ప్రాంతంతో పాటు బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో గురువారం ఫిర్యాదు చేశాడని సీఐ పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడ్తున్నట్లు సీఐ తెలిపారు.

యువతి అదృశ్యం

జడ్చర్ల, ఆగస్టు 29 : జడ్చర్ల మునిసిపాలిటీలోని ఓ కాలనీకి చెందిన 19 ఏళ్ల యువతి కనిపించడం లేదంటూ ఆమె తండ్రి ఫిర్యాదు చేశాడని జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. పట్టణంలోని ఇళ్లల్లో పని చేయడానికి ప్రతీ రోజు వెళ్లేదని, ఈ నెల 28న సాయంత్రం పని కోసం వెళ్లిన తన కుమార్తె తిరిగి ఇంటికి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. పనిచేసే ఇళ్లల్లో, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో గురువారం ఫిర్యాదు చేశాడని, ఆ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్న సీఐ తెలిపారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి బురిడీ

» రూ.2.84 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

మహబూబ్‌నగర్, ఆగస్టు 29 : అతనో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. అయినా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోయాడు. టూటౌన్ సీఐ ఎజాజొద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని క్రిస్టియన్‌కాలనీకి చెందిన బంగారు మధుకర్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఈనెల 23న మధ్యాహ్నం మధుకర్ ఫోన్‌కు సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి తాను ముంబై అందేరి ఈస్ట్ క్రైమ్ బ్రాంచ్ అని చెప్పి ఆధార్‌కార్డు పంపాలని చెప్పారు. స్కైపే యాప్‌లో ఆధార్‌కార్డు పంపించాడు. ఫోన్‌లైన్‌లోనే ఉండగా 10 నిమిషాల తరువాత నీ ఆధార్ కార్డుపైన 5 మనీలాండరింగ్ కేసులు ఉన్నాయని, నీ పేరుపై చాలా బ్యాంక్ అకౌంట్‌లు ఉన్నాయని బయటిదేశాలకు డబ్బులు పంపించావని బెదిరించారు. స్కైపేలో ఆన్‌లైన్‌లో ఉండాలని వెరిఫికేషన్ చేయాలని చెప్పి మూడ్రోజులు లైన్‌లో ఉంచి 27న మధ్యాహ్నం రూ.2,84,200 వారి అకౌంట్‌కు డబ్బులు వేయించుకున్నారు. ఆ తరువాత లైన్ కట్‌చేశారు. ఆ తరువాత మోసపోయానని తెలుసుకుని గురువారం బాధితుడు టూటౌన్ పోలీసులను ఆశ్రయించగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వాటర్ ట్యాంకర్ బోల్తా : వ్యక్తి మృతి



హన్మంతు (ఫైల్)

బల్మూరు, ఆగస్టు 29 : వాటర్ ట్యాంకర్ బోల్తా పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం ప్రకారం... నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండల పరిధిలోని అంబగిరి గ్రామానికి చెందిన ముడావత్ హన్మంతు (33) గ్రామ పంచాయతీకి సంబంధించిన వాటర్ ట్యాంకర్ గ్రామానికి సమీపంలో నీటిని తెస్తూ ప్రమాదవశాత్తు బోల్తా పడి మృతి చెందాడు. మృతుడికి భార్య తిరుపతమ్మ, నలుగురు సంతానం ఉన్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు చందునాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కృష్ణానాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాస్, వంశీనాయక్, యుగేందర్ తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

రేపటిలోపు దరఖాస్తు చేసుకోవాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 29 : అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో నాన్ టీచింగ్, టీచింగ్ స్టాఫ్, పీఈటీ పోస్టులకు అర్హత గల అభ్యర్థులు ఈ నెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఆర్టీ హింది పోస్టు కోసం డిగ్రీతో పాటు హింది పండిట్ ట్రైనింగ్, పీఈటీ పోస్టు కోసం డిగ్రీతో పాటు బీపీఈటీ, అకౌంటెంట్ పోస్టుకు డిగ్రీ (బీకాం) ట్యాలీ పరిజ్ఞానం ఉండాలని తెలిపారు.

అటెండర్ పోస్టుకు పదో తరగతి పాస్ అయిన వారు అర్హులని తెలిపారు. అసిస్టెంట్ కుక్ పదో తగరతితో పాటు డెమో ఉంటుందని తెలిపారు.

ఉపాధ్యాయుల సూచనలు పాటించాలి

▸ భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శివాని



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కోఆర్డినేటర్ శివాని

గద్వాల క్రైం, ఆగస్టు 29 : ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ, ఉన్నత లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని భరోసా కేంద్ర కోఆర్డినేటర్ శివాని అన్నారు. ఎలాంటి ఆకర్షణలకు లోనుకావొద్దని విద్యార్థినులకు సూచించారు. తెలంగాణ పోలీస్ విమెన్ సేఫ్టీ వింగ్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న భరోసా కేంద్రం ఆధ్వర్యంలో గోనుపాడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేధింపులకు గురైన బాధితులు భరోసా కేంద్రం ద్వారా వైద్య, న్యాయపరమైన సహాయం పొందే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో భరోసా కేంద్రం ఉద్యోగి కీర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

▸ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పచ్చర్ల తిమ్మారెడ్డి



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న పచ్చర్ల తిమ్మారెడ్డి

అయిజ/ ఎర్రవల్లి/ ధరూరు/ ఇటిక్యాల ఆగస్టు 29 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పచ్చర్ల తిమ్మారెడ్డి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని మేడికొండ గ్రామం లో గురువారం నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు. క్రీడా పోటీలు శాంతియుత వాతావరణంలో సాగాలని ఆకాంక్షించారు.

క్రీడా స్ఫూర్తి వెల్లివిరియాలి : డీవైఎస్‌వో

విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి వెల్లివిరియాలని జిల్లా యువజన క్రీడల అధికారి బీఎస్ ఆనంద్ ఆకాంక్షించారు. ఎర్రవల్లి మండల పరిధిలోని సరస్వతి పాఠశాలలో గురువారం నిర్వహించిన క్రీడా దినోత్స వానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి అశోక్, గద్వాల ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండల వెంకట్రాములు, ఎర్రవల్లి మాజీ సర్పంచు జోగులరవి, డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మధులిక, సంధ్యారెడ్డి పాల్గొన్నారు.

- ధరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను క్రీడా శాఖ జిల్లా అధికారి బీఎస్ ఆనంద్ ప్రారంభించారు. వాలీబాల్ అండర్ -14 బాలికల విభాగంలో ధరూరు జడ్పీహెచ్‌ఎస్, కేజీబీవీ, అండర్-17విభాగంలో ధరూరు, ఉప్పేరు జడ్పీహెచ్‌ఎస్ జట్లు విజేతలుగా నిలిచాయి. ప్రధానోపాధ్యాయుడు రాఘవేందర్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎంపీడీవో మహ్మద్ అజహర్‌మొయిద్దీన్, ఎంఈవో అశోక్ కుమార్, డీవైఎస్‌వో బీఎస్ ఆనంద్ ప్రారంభించారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆపాలి

▸ బీజేపీ ఆధ్వర్యంలో గట్టులో బంద్



గట్టులో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

గట్టు, ఆగస్టు 29 : బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను నిరసిస్తూ బీజేపీ, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో గురువారం గట్టు పట్టణంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబాభవానీ ఆలయం నుంచి బస్టాండ్ వరకు శాంతి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివారెడ్డి, రామాంజినేయులు, మధుసూదన్‌రావు, నల్లారెడ్డి, గూడురు నాగప్ప, మోహన్‌చంద్ర, బీజేవైఎం నాయకులు వీరశేఖర్‌గౌడు, నాగేశ్, వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు తాయప్ప పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

బీజేపీ మండల అధ్యక్షుడు గూడురు నాగప్ప అధ్యక్షతన మండల కేంద్రమైన గట్టులో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మండలంలో అత్యధిక సభ్యత్వ నమోదు చేపట్టాలని కోరారు.

రుణమాఫీ కాని రైతుల వివరాల సేకరణ



మాన్‌దొడ్డిలో రైతుల వివరాలను నమోదు చేసుకుంటున్న ఏవో

రాజోలి/ అయిజ, ఆగస్టు 29 : రుణమాఫీ అమలుకాని అర్హులైన రైతుల వివరాలు సేకరిస్తున్నట్లు ఏవో సుబ్బారెడ్డి తెలిపారు. రాజోలి మండలంలోని మాన్‌దొడ్డి గ్రామంలో గురువారం ఆయన పర్యటించారు. రుణ మాఫీకి అర్హులైన వారి వివరాలు సేకరించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో 520 మంది రైతులకు రేషన్ కార్డు లేదని తెలిపారు. యునియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాన్‌దొడ్డి ఏపీజీవీలో ఎక్కువ మంది రైతులకు రుణాలున్నాయని తెలిపారు.

- రుణమాఫీ అమలు కాని రైతుల వివరాలను సేకరిస్తున్నట్లు అయిజ మండల వ్యవసాయాధికారి జనార్దన్ తెలిపారు. మండల పరిధిలోని ఎక్లాస్‌పూర్, దేవబండ, బింగిదొడ్డి గ్రామాల్లో గురువారం పర్యటించి రైతుల వివరాలు సేకరించినట్లు చెప్పారు.

ఒకటి నుంచి జోగుళాంబ అమ్మవారి దీక్షలు

అలంపూర్, ఆగస్టు 29 : ఐదవ శక్తి పీఠం అలంపూర్ జోగుళాంబ అమ్మవారి దీక్షలు వచ్చేనెల ఒకటిన ప్రారంభం కానున్నాయని ఈవో పురేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటిన మండల దీక్ష, 20న అర్ధ మండల దీక్ష అక్టోబరు మూడున నవరాత్రుల దీక్షలు ప్రారంభం అవుతాయని తెలిపారు. అక్టోబరు 11వ తేదీన ఇరుముడి సమర్పణ ఉంటుందని పేర్కొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

▸ ప్రతిభతో దేశానికి ప్రాతినిధ్యం వహించాలి ▸ జాతీయ క్రీడా దినోత్సవంలో కలెక్టర్ సంతోష్



క్రీడా దినోత్సవ సభలో మాట్లాడుతున్న కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల అర్బన్, ఆగస్టు 29 : చిన్నతనం నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించి, దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కలెక్టర్ బీఎం సంతోష్ క్రీడాకారులకు సూచించారు. మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని గద్వాల పట్టణంలోని ఇన్‌డోర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. క్రీడల్లో పాల్గొంటే శారీరక, మానసిక ఆరోగ్యం దృఢంగా ఉంటుందన్నారు. రోజువారి జీవితంలో క్రీడలు భాగం కావాలని సూచించారు. మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో యువత హాకీ వంటి క్రీడల్లో ప్రావీణం సంపాదించుకోవాలని చెప్పారు. 1928, 1932, 1936 ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు గెలిచిన ధ్యాన్‌చంద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, క్రీడల్లో ప్రతిభ కనపర్చాలన్నారు. ప్రొఫెషన్ క్రీడాకారులుగా ఎదిగి ఒలింపిక్స్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు.

అనంతరం క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలను అందించారు. అంతర్జాతీయ స్థాయిలో తైక్వాండో మాస్టర్ కోర్సులో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీహరి, రాష్ట్ర స్థాయి స్వర్ణ పతకం విజేతలను ఘనంగా సన్మానించారు. చివరగా విద్యార్థులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించి, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి బీఎస్ ఆనంద్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి జితేందర్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్లు బాలరాజ్ గౌడ్, వీరవసంతరాయుడు, ప్రభాకర్, విజయ్‌బాబు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి

గద్వాల టౌన్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలని కలెక్టర్ బీఎం సంతోష్ సూచించారు. జాతీయ క్రీడాదినోత్సవం, తెలుగు భాషాదినోత్సవాలను పురస్కరించుకొని గద్వాల పట్టణంలోని మహాలక్ష్మీ ఆదిదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు ప్రేరణ, పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులలో సృజనాత్మకతను గుర్తించి వారిని ఉత్తేజ పరచాలని అధ్యాపకులకు సూచించారు. నెలలో రెండు సార్లు కాలేజీకి వస్తానని, విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై పోటీ పరీక్షలకు సంబంధించిన సలహాలు, సూచనలు ఇస్తానని కలెక్టర్ తెలిపారు. యూపీఎస్సీ, టీజీఎస్‌పీసీ తదితర పోటీ పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో సిద్ధం కావాలన్నారు. కేంద్రం, రాష్ట్రం నిర్వహించే పోటీ పరీక్షలకు ఆన్‌లైన్ సహాయంతో సిద్ధం కావొచ్చని సూచించారు. గద్వాల ప్రాంతం నుంచి ఓ వ్యక్తి ఎస్‌బీఐ చైర్మన్ స్థాయికి వెళ్లడం గొప్ప విషయమని, ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. అనంతరం పోటీ పరీక్షల పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కలందర్ బాషా, వైస్ ప్రిన్సిపాల్ చంద్రమోహన్, అధ్యాపకుడు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావాలి

గద్వాల న్యూటౌన్ : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావాలని కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారధి గురువారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడు దశలలో గ్రామ పంచాయితీ ఎన్నికలు, ఆ తర్వాత మునిసిపల్ ఎన్నికలు ఉంటాయని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ బీఎం సంతోష్ జిల్లా అధికారులతో మాట్లాడారు. ఆజాగ్రత్తకు తావివ్వకుండా, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ తదితర ప్రక్రియలను తక్షణమే చేపట్టి, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు. వచ్చేనెల ఆరున ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను వెలువరించి అభ్యంతరాలను స్వీకరించాలని సూచించారు. 21న తుది జాబితాను ప్రకటించాల్సి ఉంటుదన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీపీవో శ్యాంసుందర్, ఆర్డీవో రామచందర్ పాల్గొన్నారు.

పాత నేరస్తులపై నిఘా ఉంచాలి

▸ నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల క్రైం, ఆగస్టు 29 : పాత కేసుల్లో ఉన్న నిందితులపై నిరంతరం నిఘా ఉంచాలని ఎస్పీ శ్రీనివాసరావు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. గద్వాల పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సైబర్ ఉచ్చులో పడిన బాధితులకు డబ్బు త్వరగా రిఫండ్ అయ్యేలా చూడాలని సూచించారు. హోల్డ్ చేసిన డబ్బును, కోర్టు అనుమతులు పొంది బాధితుల ఖాతాల్లో త్వరలో చేరే విధంగా కృషి చేయాలన్నారు. విచారణ ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని చెప్పారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ, గ్రేవ్ క్రేసులపై విచారణ త్వరితగతిన పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతీ కేసులో విచారణ పక్కాగా, పారదర్శకంగా ఉండాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో, శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేయాలని సూచించారు. తద్వారా చట్టం పరిధిలో నిందితులకు కఠినమైన శిక్షలు పడేలా చూడాలన్నారు. పోక్సో కేసుల్లో 60 రోజుల్లో విచారణ పూర్తి చేసి కోర్టుల్లో చార్జీషీట్ దాఖలు చేయాలన్నారు. ఆస్తులకు సంబంధించిన నేరాలు జరుగకుండా రాత్రి వేళల్లో గస్తీని మరింత పకడ్బందీగా చేపట్టాలన్నారు. మహిళల అదృశ్యం కేసుల్లో కారణాలేమైనా, వారిని త్వరగా గుర్తించి కుటుంబసభ్యులకు అప్పగించాలని సూచించారు. డయల్-100 కాల్స్‌కు నిర్ణీత సమయంలో స్పందించి, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిం చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాంబ్లింగ్, గుట్కా, గంజాయి, పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగకుండా నిఘా ముమ్మరం చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సైబర్ క్రైమ్ డీఎస్పీ సత్తయ్య, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

▸ మంత్రికి ఆయుష్మాన్ ఉద్యోగుల వినతి



మంత్రికి సమస్యలను వివరిస్తున్న పట్నం రవికుమార్

గద్వాల న్యూటౌన్, ఆగస్టు 29 : సమస్యలను పరిష్కరించాలని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఉద్యోగులు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. హైదరాబాద్‌లో గురువారం ఆయనను కలిసి వినతి పత్రం ఇచ్చి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ పల్లె దవాఖానా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పట్నం రవికుమార్ మాట్లాడారు. మారుమూల, ఏజెన్సీ ప్రాంతాల్లో ఎంతో శ్రమకోర్చి వైద్య సేవలందిస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఉద్యోగులకు, సిబ్బందికి జీతాలు పెంచాలని కోరారు. ప్రతీ పల్లె దవా ఖానాలో ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్టులను నియమించాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పం దించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ వీరస్వామి పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : ఎస్‌ఐ

అలంపూర్, ఆగస్టు 29 : వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్‌ఐ నాగరాజు గురువారం ఒక ప్రకటనలో కోరారు. మండపాల ఏర్పాటుకు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వాహనాలు, ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అందుకోసం సంబంధిత శాఖల అధికారులతో అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

▸ మునిసిపల్ వర్కర్స్ యూనియన్

అలంపూర్, ఆగస్టు 29 : మునిసిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మునిసిపల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు గట్టన్న, జిల్లా నాయకురాలు ఎమేలమ్మ అన్నారు. అలంపూర్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పెండింగు జీతాలను వెంటనే చెల్లించాలని, పీఎఫ్ జమ చేయాలని కోరారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశంలో కార్మికులు లక్ష్మన్న, హుస్సేన్, మునిస్వామి, ప్రభుదాసు, రమేశ్, లక్ష్మీదేవి, సాయినాథ్, వెంకటేశ్వర్లు, రేణుక పాల్గొన్నారు.

ఆడపడుచులకు అండగా ముఖ్యమంత్రి

▸ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ▸ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారుకు కల్యాణలక్ష్మి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల న్యూటౌన్, ఆగస్టు 29 : ఆడపడుచులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మల్దకల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 243 మంది ఆడపడుచులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ అన్ని రంగాల్లో గద్వాల నియోజకవర్గం రాష్ట్రంలోనే నెంబర్‌వన్ స్థానంలో ఉండేలా కృషి చేస్తానని చెప్పారు. ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతీ ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ డబ్బులను వృథా చేయకుండా అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ భాస్కర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రామన్‌గౌడ, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

ధ్రువపత్రాల అందజేత

ప్రాదం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి ధ్రువపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఆరెకటిక సంఘం కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో 40 మంది శిక్షణ పొందారని చెప్పారు. వారికి హైదరాబాద్‌లోని ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పించనున్నామని తెలిపారు. ఈ సంస్థ భవిష్యత్తులో మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మల్దకల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఎల్‌వోసీ, చెక్కులను అందించారు. మొత్తం 38 మందికి మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 8,31,500 మంజూరయ్యాయి. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, సింగిల్ విండో వైస్ చైర్మన్ విష్ణు, నాయకులు వెంకటన్న, వెంకటేశ్వర్‌రెడ్డి, సవారన్న, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

▸ సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి ▸ తహసీల్దార్ కార్యాలయాల ముందు రైతుల ఆందోళన



గద్వాల తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న నాయకులు, రైతులు

గద్వాల/ ధరూరు/ మల్దకల్/ గట్టు/ రాజోలి, ఆగస్టు 29 : అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్ చేశారు. గద్వాల, ధరూరు, మల్దకల్, గట్టు, రాజోలి తహసీల్దార్ కార్యాలయాల ముందు గురువారం రైతులు ఆందోళన చేపట్టారు. గద్వాల తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ఆందోళనలో వెంకటస్వామి మాట్లాడారు. షరతులు లేకుండా ప్రతీ రైతుకు రెండు లక్షల రూపాయల రుణం మాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇప్పుడేమో కుటుంబాన్ని ఆధారం చేసుకొని రుణమాఫీ చేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి, అమలు చేస్తున్న రుణమాఫీకి పొంతన లేకుండా పోయిందని ఆరోపించారు. రుణ మాఫీ కోసం రైతులు కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఈ విషయంపై అధికారులకు కూడా స్పష్టమైన సమాచారం లేకపోవడంతో రైతులకు సమాధానం చెప్పలేకపోతున్నారని విమర్శించారు. జీవో నెంబర్ 567లో అనేక లోపాలున్నాయన్నారు. ఆధార్‌కార్డు, రేషన్ కార్డుల లేక చాలా మంది రైతులకు రుణమాఫీ అమలు కాలేదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎన్ని ఎకరాలకు ఇస్తారో ఇప్పటి వరకు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కరుణాకర్‌కు వినతి పత్రం అందించారు. ఆందోళనలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేరు నరసింహ, రామకృష్ణ, వీరేష్, అశోక్, అంజి, ఎల్లప్ప, మల్లేష్, మహేష్, రామాంజనేయులు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

- ధరూరు, మల్దకల్ తహసీల్దార్ కార్యాలయాల ముందు గురువారం రైతులు ఆందోళన చేపట్టారు. ధరూరులో నిర్వహించిన ఆందోళనలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేరు నరసింహ మాట్లాడారు. రాష్ట్రంలో 70 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం ధరూరు మండల కార్యదర్శి నరసింహులు, తిమ్మప్ప, పరశురాం, గోవిందు, ప్రవీణ్, సవరన్న, జయన్న, అంజనేయులు, కృష్ణ, కరుణాకర్ పాల్గొన్నారు.

- గట్టు తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం జిల్లా నాయకుడు వీవీ నరసింహ ఆధ్వర్యంలో రైతులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం ముగుస్తున్నా రైతు భరోసా అమలు చేయడం లేదని విమర్శించారు. రుణమాఫీ నిబంధనలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ సరితారాణికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద, సీపీఎం మండల కార్యదర్శి ఆంజనేయులు, తిమ్మప్ప, శాంతన్న, జయన్న, అంజనేయులు, కృష్ణ పాల్గొన్నారు.

- రాజోలి తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులు నిర్వహించిన ధర్నాలో కేవీపీఎస్ మండల కార్యదర్శి విజయ్‌కుమార్ మాట్లాడారు. రుణమాఫీ కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ రజనీకాంత్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిప్పన్న, సీపీఎం మండల నాయకులు లక్ష్మన్న, కేవీపీఎస్ మండల కార్యదర్శి విజయ్ కుమార్, సులోమాన్, ఖాజన్న, శీలన్న, మహేశ్వర్‌రెడ్డి, పాల్గొన్నారు.